కాంగ్రెస్ సంబురాలు

జూలపల్లి, డిసెంబర్ 7 : ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పటాకులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఇక్కడ నాయకులు పొట్టాల శంకర్, చీదురు శ్రీనివాస్, గౌస్‌పాషా, ఫకీర్ మహ్మద్, పొట్టాల బీరయ్య, ఇరుమల్ల రాము లు, సమదుల్లా పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు, డిసెంబర్ 7: ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో ఎలిగేడులోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి ఆధ్వర్యం లో సంబురాలు జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బూర్ల సింధూజ, ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, నాయకులు బూర్ల వెంకటసత్యం, కోడూరి శ్రీనివాస్, అమ్ముల రాజమల్లు, ఏలేటి వెంకటరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలపల్లి : సంబురాల్లో పాల్గొన్న నాయకులు

ఎలిగేడు : సంబురాల్లో పాల్గొన్న నాయకులు

ధర్మారంలో..

ధర్మారం,డిసెంబర్7: సీఎంగా రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరిపారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాంపెల్లి రాజేశం, మాజీ ఉప సర్పంచ్ వొడ్నాల శంకరయ్య, పార్టి యూత్ నాయకులు సాయి వినీత్, సాయి కృష్ణ, ఎద్దు రాంచందర్, నార ఆంజనేయులు పాల్గొన్నారు.

మంథనిలో..

మంథని, డిసెంబర్ 7 : ఆర్థికశాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రమాణ స్వీకారం చేయడంతో మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించుకున్నారు.

కంటిపరీక్షలు చేస్తున్న లయన్స్ క్లబ్ విజన్ కేర్ నేత్రవైద్య సహాయకులు

కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి, డిసెంబర్7: జిల్లా కేంద్రంలోని లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్‌లో లయ న్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి వారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ కోరారు. నేత్రవైద్య సహాయకుడు అబ్దుల్ వాసే పలువురికి కంటి పరీక్షలు చేశారు. అవసరం ఉన్న వారికి రేకుర్తి కంటి దవాఖానలో ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తున్నామని దత్తాగౌడ్ వివరించారు.

అయ్యప్ప దీక్షాపరులకు నిత్యాన్నదానం ప్రారంభం

సుల్తానాబాద్, డిసెంబర్7 : శాస్త్రీనగర్ అభయాంజనేయాస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి నిత్యాన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సతీమణి పావని గురువారం ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేశారు.కార్యక్రమంలో స్వాములు సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, మిట్టపెల్లి గురుస్వామి, పూజారి గూడ రమేశ్ శర్మ, వేగోళం అబ్బయ్య గౌడ్, ఫకీర్‌యాదవ్, సంతోష్‌రావు, మాటేటి శ్రీనివాస్, నోమల శ్రీనివాస్‌రెడ్డి, మేరుగు వెంకటేశ్, సతీశ్, వేగోళం శంకర్, తిరుపతి రావు, శాంతయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఔదార్యం

కోల్‌సిటీ, డిసెంబర్ 7: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం నిరుపేద మహిళలకు చీరెలు పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుకుంది. లయన్స్ క్లబ్ రామగుండం సీనియర్ సభ్యుడు, పీడీజీ లయన్ మినేశ్ నారాయణ టండన్ పుట్టిన రోజు సందర్భంగా నగరంలో 20 మంది మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. గోదావరిఖని స్ఫూర్తి, గోదావరిఖని శతాబ్ది ఆధ్వర్యంలో దాదాపు 300 మందికి మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా అన్నదానం చేశారు. క్లబ్ సెక్రెటరీ లయన్ బంక కళావతి, సీనియర్ సభ్యులు లయన్ మేడిశెట్టి గంగాధర్, లయన్ రామస్వామి, లయన్ ఆంజనేయులు, లయన్ జయప్రకాష్ చౌడా, లయన్ ఏలేశ్వరం చంద్రమౌళి, గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు సందినేని గోపాల్ రావు, లయన్ రమణారావు, రవికుమార్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ఐఎఫ్‌టీయూ వినతి

రామగిరి, డిసెంబర్7 : కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపీఎఫ్ లెక్కలు సరిచేసి ఇవ్వాలని గోదావరిఖనిలోని సీఎంపీఎఫ్ కమిషనర్‌కు గురువారం వినతి పత్రం అందజేసినట్లు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, నాయకులు బీ. అశోక్, రమేశ్ తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు వేతనంలో సీఎంపీఎఫ్ రికవరీ చేసి కార్మికుల ఖాతాలో జమ చేస్తున్న డబ్బులు కార్మికులకు రాకపోవడం లాంటి విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ విషయంపై సింగరేణి అధికారులతో మాట్లాడి సరి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కోలిండియా ఒప్పందాలు అమలు చేయిస్తాం

గోదావరిఖని, డిసెంబర్ 7: సింగరేణిలో తాము గెలిచిన వెంటనే కోలిండియా ఒప్పందాలను అమలు చేయిస్తామని సీఐటీయూ అధ్యక్షుడు రాజారెడ్డి తెలిపారు. జీడీకే-2ఏ గనిపై గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బొగ్గు గని కార్మికుల ఒప్పందాలను అమలు చేయించడంలో గెలిచిన కార్మిక సంఘాలన్నీ విఫలమయ్యాయని ఆరోపించారు. క్యాడర్ స్కీములు, పెరెక్స్ అలవెన్సులపై ఇన్‌కం టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించడం, ప్రమోషన్ పాలసీలు తదితర సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహనతో కార్మికులకు నష్టం లేకుండా ప్రతి సంవత్సరానికి 80వేల లాభదాయకమైన ఒప్పందాన్ని అమలు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో ఆసరి మహేశ్, మెండె శ్రీనివాస్, విజయ్, వేణుగోపాల్, రవీందర్, శ్రీనివా రావు, సాయి కిరణ్, సాగర్, రాజ్‌కుమార్, రవితేజ, శివరాంరెడ్డి, దుర్గ ప్రసాద్, రాములు, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 7 : దేవునిపల్లి శ్రీలక్ష్మీనర్సింహ స్వామి జాతర హుండీని గురువారం ఆలయ ఆవరణలో లెక్కించారు. టిక్కెట్ల ద్వారా రూ. 2,17,684, వేలం ద్వారా రూ. 6,78,750, హుండీల ద్వారా 6,56,501 ఆదాయం సమకూరినట్లు ఈవో శంకరయ్య తెలిపారు. మొత్తం రూ. 15,52,935 ఆదాయం వచ్చినట్లు వివరించారు. 300 మిల్లీగ్రాముల బంగారం, 310 గ్రాముల వెండి కానుకల రూపం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రావిశెట్టి కొమురయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 7 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం కరీంనగర్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్దపల్లి రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థిని ఆసర్ల దివ్యశ్రీ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా దివ్యశ్రీని కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయుడు హకీంఖాన్, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ దీన

ధర్మారం,డిసెంబర్7: ధర్మారం మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4 నుంచి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పలువురు ప్రతిభ చూపారు. ఎస్‌జీఎఫ్ అథ్లెటిక్స్ విభాగంలో ఎం శ్రావ్య, బీ గౌతమి కీర్తన, పీ అక్షర, టీ మనోజ్ఞ, జీ శ్రీనిధి, జీ శరణ్య, ఏ రంజిత్ కుమార్, ఈ స్వప్న అపే ప్రతిభ చూపి కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8,9 తేదీల్లో హనుమకొండలో నిర్వహించనున్న ఎస్‌జీఎఫ్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున పాల్గొననున్నారు. ఫుట్ బాల్‌లో పోటీల్లో ఎన్ సిరి, అనూష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8 నుంచి 11 వరకు మహబూబ్‌నగర్‌లో జరిగే పోటీల్లో వీరు పాల్గొననున్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మన్నె దీన, ఉపాధ్యాయులు, పీఈటీలు బైకని కొమురయ్య,ఎం సంజీవరావు అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు రామగుండం విద్యార్థులు

విజేతలను సన్మానిస్తున్న కార్పొరేటర్, కరాటే మాస్టర్లు

జ్యోతినగర్, డిసెంబర్ 7: ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రామగుండంకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల నల్గొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కుమతి విభాగంలో రామగుండం మండలానికి చెందిన ఐదుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 16 నుంచి 19వరకు ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన వారిలో వైష్ణవి, ముక్తిశ్రీ, శ్రీవల్లి, హర్షవర్ధన్, ఆదిత్యతేజ ఉన్నారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిని కోచ్‌లు మాస్టర్ వొడ్డెపల్లి సురేశ్, తగరపు శంకర్, మున్సిపల్ కార్పొరేటర్ సతీశ్ సన్మానించి అభినందించారు. ఇక్కడ కోచ్‌లు బోయపోతు రాము, నగాపురి మొండి, భవాని యూత్ అధ్యక్షుడు నల్లి సురేశ్, నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ బందారపు తిరుపతిగౌడ్, మధూకర్ ఉన్నారు.

గోదారమ్మకు చీర, సారె సమర్పిస్తున్న మహిళలు

గోదారమ్మకు సారె

కోల్‌సిటీ, డిసెంబర్ 7: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి గోదావరిఖని శివారులోని గోదావరి తీరాన మహా హారతి వైభవంగా నిర్వహించారు. గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య గోదారమ్మకు హారతి ఇచ్చారు. మహిళలు పసుపు, కుంకుమ, గంధం, గాజులు, చీర సారెగా సమర్పించారు. పాలకుర్తి జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీవాణి , ఉత్సవ సమితి కన్వీనర్ క్యాతం వెంకటరమణ, మంథని శ్రీనివాస్, చంద్రశేఖర్, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ, గందె శ్రీ వీరేశం, తాటిపెల్లి వెంకన్న, మంజుల, అంజలి, గజ్జెల్లి వెంకటేశ్వర్లు, మంజుల, భాగ్యలక్ష్మి, పద్మ, రాజనర్సు, సరోజన,రాము,నరేశ్ శర్మ పాల్గొన్నారు.

హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యం

రామగిరి, డిసెంబర్7 : సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమని జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. అడ్రియాలా ప్రాజెక్ట్ ఏరియా పరిధిలోని ఏఎల్పీ గనిలో యూనియన్ పిట్ సెక్రెటరీ గంగాధర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ సెక్రెటరీలు ప్రకాశ్, జూపాక రామచందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వీ రావు, ఆర్జీ త్రీ బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సీ రెడ్డి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్యతో కలిసి మాట్లాడారు. సింగరేణిలో హక్కుల సాధన ఏఐటీయూసీతోనే సాధ్యమని చెప్పారు. కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ రవికుమార్, అగ్గనెజింగ్ సెక్రెటరీలు కిరణ్ కుమార్, రాజేష్, ఏఎల్పీఅసిస్టెంట్ పిట్ సెక్రెటరీ కుమారస్వామి, అడ్వైజర్ అమిత్ అలీ, ఏరియా కాంట్రాక్టు లేబర్ ఇన్‌చార్జి బుర్ర తిరుపతి,సలీం, సురేష్, అనిల్, రియాజ్, జగదీశ్ పాల్గొన్నారు